

దేవుని కడప ఆలయం


పెద్ద దర్గా

నియోజకవర్గ కడప ముఖచిత్రం

ఆధ్యాత్మిక వేదిక.. సమైక్యత గీతిక

- తిరుమల తొలిగడప దేవుని కడప ఆలయం ఇక్కడిదే..
- ప్రఖ్యాతిగాంచిన పెద్ద దర్గా

సాక్షి ప్రతినిధి, కడప: కడప పలు విశేషాలకు ఆలవాలంగా నిలుస్తోంది. 16వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి విచ్చేసిన అబ్దుల్ నబీఖాన్ కడప నగరాన్ని నిర్మించారని తెలుస్తోంది. దేవునికడప అత్యంత ప్రాచీనమైనదని, సమీపంలోని పెన్నానది ఒడ్డున ఒక కడప ఉండేదని, వరదల్లో కొట్టుకుపోవడంతో దేవునికడప సమీపంలో కడపను ఏర్పాటు చేసుకున్నారని, అది క్రమంగా పాత కడపగా మారిందని తెలుస్తోంది. ఇప్పుడున్న నగరం కొత్తగా రూపుదిద్దుకుంది. కాగా.. కృపాచార్యుల ద్వారా ఏర్పాటైంది గనుక ఈ ప్రాంతాన్ని కృపానగరంగా వ్యవహరించేవారని, కాలక్రమంలో కృపా, కురుప, కడపగా మారిందని తెలుస్తోంది. దేవుని కడప ఆలయం, పెద్దదర్గా, క్యాథడ్రల్ చర్చి ఈ ప్రాంతానికి ఘనతను సంతరించి పెడుతున్నాయి.



నియోజకవర్గ స్వరూపం...

రాయలసీమకు నడిబొడ్డున ఉన్న కడప 1807లోనే జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. గతాన్ని ఓమారు విశ్లేషిస్తే..... కడప ఓటర్లు తొలి నుంచి ఇప్పటివరకూ శాంతికాముకులకు పట్టం కడుతూవచ్చారు. 1952లో స్వాతంత్ర్య సమర యోధుడు కోటిరెడ్డి తొలి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1955, 1967లో ఎస్ఎండీ రహంతుల్లా, 1962లో పుల్లగూర శేషయ్య, 1972, 1978లో గజ్జెల రంగారెడ్డి ఎన్నికయ్యారు.

✔ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడా మృదుస్వభావం ఉన్నవారికి మాత్రమే కడప ఓటర్లు పట్టం కడుతూ వివేకం ప్రదర్శించారు. 1983లో ఎస్. రామమునిరెడ్డి, 1985లో సి. రామచంద్రయ్య, 1989లో కందుల శివానందరెడ్డి, 1994, 1999లో డాక్టర్ ఎస్ఏ ఖలీల్‌బాషాను ఎన్నుకున్నారు. 2004, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎండీ అహమ్మదుల్లాను గెలిపించారు. 2014, 2019లో సైతం సౌమ్యుడుగా గుర్తింపు పొందిన ఎస్‌బీ అంజాద్‌బాషాను కడప ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు.


✔ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు కె.కోటిరెడ్డి 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆయనకు 13,742 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన పుల్లగూర శేషయ్యశ్రేష్ఠికి 13,702 ఓట్లు లభించాయి. కేవలం 40 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన కోటిరెడ్డి రెవెన్యూ మంత్రిగా పనిచేశారు. 1955లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోటిరెడ్డి లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. తొలినాళ్లలో కడప మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన రహమతుల్లా 1955 ఎన్నికల్లో, ఆ తర్వాత 1967 ఎన్నికల్లో రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆయన రాజ్యసభ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేశారు. ఆయన కుమారుడు ఎస్ఎండి అహ్మదుల్లా మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. 2004, 2009లో ఆయన కడప ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అహ్మదుల్లాకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి పదవి లభించింది. గజ్జెల రంగారెడ్డి 1972, 1978లలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ పార్టీ తరుపున 1989లో కందుల శివానందరెడ్డి ఓమారు గెలుపొందారు. ఆయన తండ్రి కందుల ఓబుల్‌రెడ్డి రెండు పర్యాయాలు కడప లోక్‌సభ సభ్యునిగా పనిచేశారు. శివానందరెడ్డి ఓమారు ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు కడప కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేదని చెప్పవచ్చు.

✔ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత తొలి ఎన్నికల్లోనే కడపలో విజయం సాధించింది. 1983లో టీడీపీ తరుపున ఎస్.రామమునిరెడ్డి గెలుపొందారు. 1985లో టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సి.రామచంద్రయ్య విజయాన్ని అందుకున్నారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి కందుల శివానందరెడ్డి విజయం సాధించగా, 1994, 1999లో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ఎస్ఏ ఖలీల్‌బాష రెండు పర్యాయాలు గెలుపొందారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో రామమునిరెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, సి.రామచంద్రయ్య ఇరవై సూత్రాల అమలుశాఖ మంత్రిగా పనిచేశారు. డాక్టర్ ఖలీల్‌బాషా చంద్రబాబు క్యాబినెట్‌లో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆయన ప్రజారాజ్యం పార్టీలో చేరి కడప లోక్‌సభ స్థానానికి పోటీ చేసీ, పరాజయం పాలయ్యారు.

✔ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేస్తున్న ఎస్ఎండీ అహమ్మదుల్లాను 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించిన ఆయన 2009లో మరో మారు కడప ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొందారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అహ్మదుల్లాకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి పదవి వరించింది.

✔ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం అనంతరం 2014 సాధారణ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి ఎస్‌బి అంజాద్ బాషా 45,205 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ మధ్య పొత్తు ఉన్నప్పటికీ టీడీపీ తిరుగుబాటు అభ్యర్థిగా దుర్గాప్రసాద్ పోటీ చేశారు. పొత్తు ఖరారు కావడానికి ముందే ఆయనకు బి.ఫారం ఇవ్వడంతో పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆ తర్వాత విరమించుకోవడానికి నిరాకరించారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ అల్లపురెడ్డి హరినాథరెడ్డికి కేవలం 5,350 ఓట్లు మాత్రమే రావడంతో డిపాజిట్లు కోల్పోవాల్సి వచ్చింది.

✔ 2019లో మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎస్‌బీ అంజాద్‌బాషా, టీడీపీ అభ్యర్థి విఎస్ అమీర్‌బాబుపైన 54,794 ఓట్లు మెజార్టీ సాధించి ఘన విజయాన్ని దక్కించుకున్నారు.



వివిధ పథకాల లబ్ధి వివరాలు..		
పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	37,476	148.02
జగనన్న వసతి దీవెన	20,872	24.25
వైఎస్సార్ రైతు భరోసా	12,485	57.25
సున్నా వడ్డీ పంట రుణాలు	3,051	0.85
వైఎస్సార్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్	2,953	11.51
ఇన్‌పుట్ సబ్సిడీ (రైతులు)	4,039	5.95
మత్స్యకార భరోసా	1	0.22
సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	50,325	20.87
వైఎస్సార్ చేయూత	16,538	77.57
వైఎస్సార్ ఆసరా	35,369	120.68
వైఎస్సార్ బీమా	492	7.45
కాపు నేస్తం	1,145	3.54
వైఎస్సార్ నేతన్న నేస్తం	41	0.21
జగనన్న చేదోడు	2,021	4.29
వైఎస్సార్ వాహన మిత్ర	3,397	9.11
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	9,373	6.43
కోవిడ్ సాయం	67,125	6.71
కల్యాణమస్తు/షాదీతోఫా	67	0.64
హౌసింగ్ చెల్లింపులు	14,531	129.03
జగనన్న తోడు (వడ్డీ)	10,087	0.32
నాన్-డీబీటీ పథకాల లబ్ధి		
జగనన్న తోడు (రుణాలు)	14,814	27.58
జగనన్న గోరుముద్ద	14,988	14.85
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	9,889	18.52
జగనన్న విద్యా దీవెన	14,914	10.59
ఇళ్ల స్థలాల సేకరణ పరిహారం	23,267	505.50
విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ	1,952	12.18
పీడీఎస్ రైస్	75,297	164.48

నోట్: వైఎస్సార్ పెన్షన్ కానుక, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న విద్యాదీవెన పథకాలకు సంబంధించి రూ.445.24 కోట్లకు పైగా లబ్ధిచేకూరింది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విశేష లబ్ధి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కడప నియోజకవర్గ ప్రజలకు విశేష లబ్ధి చేకూరింది. 2,95,903 మంది లబ్ధిదారులకు డీబీటీ(డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్), నాన్ డీబీటీ ద్వారా రూ.1,817 కోట్లకు పైగా లబ్ధి చేకూరింది. అందులో డీబీటీ ద్వారా 1,40,782 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.1,063.37 కోట్లకు పైగా నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాలకు చేరింది.

మెడికల్ హబ్‌గా కడప

వైఎస్‌ఆర్ జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని తపించారు. 220 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లు వ్యయంతో 'రిమ్స్' వైద్య కళాశాల, దంత వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన మరణానంతరం సూపర్ స్పెషాలిటీ సేవలు కలగానే ఉండిపోయాయి.

☛ ఈ పరిస్థితుల్లో వైఎస్సార్ తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రిమ్స్ ప్రాంగణంలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కేన్సర్ హాస్పిటల్, మానసిక వైద్యశాల ఏర్పాటు చేశారు. రూ.272.81 కోట్లతో మూడు ప్రత్యేక విభాగాల వైద్యశాలలను అందుబాటులోకి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా రూ.125 కోట్లతో 452 పడకల సూపర్ స్పెషాలిటీ విభాగం, రూ.40.81 కోట్లతో 100 పడకల మానసిక వైద్యశాల, మరో రూ.107 కోట్లతో 100 పడకల కేన్సర్ హాస్పిటల్ నిర్మించారు.

☛ కార్డియాలజీ, పిడియాట్రిక్, న్యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇకపై కడప గడపలో రిమ్స్ వైద్య వనంలో అందనున్నాయి.

ఓటర్ల వివరాలు



నియోజవర్గంలో ప్రస్తుత ఓటర్లు: 2,82,255

పురుషులు: 1,37,674

స్త్రీలు: 1,44,491

ఇతరులు: 90

నియోజకవర్గ సమాచారం

సచివాలయాలు : 101

రైతు భరోసా కేంద్రాలు : 02

వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు : 13

లైబ్రరీలు: 4



ప్రచారం.. ముమ్మరం

కడప కార్పొరేషన్ : ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు అవకాశం ఇవ్వొద్దని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక 6వ డివిజన్‌లోని కొండాయపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ టీడీపీ హయంలో ఈ జిల్లాకు చేసిన మేలు ఒక్కటి కూడా లేదన్నారు. ఈ జిల్లాగానీ, కడప నగరంగానీ అభివృద్ధి చెందిందంటే అది వైఎస్సార్ పాలనలో, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనేనని తెలిపారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని, కడప ఎమ్మెల్యే అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ఎస్. యానాదయ్య, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి ప్రసాద్, చల్లా రాజశేఖర్, సీహెచ్ వినోద్, ఆర్‌వీ రమణ, యల్లారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, గోపాలక్రిష్ణ, షఫీవుల్లా, కంచుపాటి బాబు, తిలక్‌నగర్ సుబ్బారెడ్డి, చైతల్య, విజయకుమారి పాల్గొన్నారు.


కొండాయపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకిరెడ్డిపల్లె, బసిరెడ్డిపల్లె, వెల్దుర్తి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలపాల్సిన అవసరముందన్నారు. ప్రజల ఆదరణను చూసి ఓర్వలేని తెలుగుదేశం నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డిపల్లె, వెల్దుర్తి సర్పంచులు భాగ్యలక్ష్మి, విశ్వనాథ్, ఎమ్మెల్యే సోదరుని కుమారుడు క్రిష్ణ సాయిరెడ్డి, జేసీసీ కన్వీనర్ మహేంద్రారెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, స్థానిక నాయకులు ఇంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రవీణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


బసిరెడ్డిపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురంలో..

కమలాపురం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అల్లుడు డా. విజయ్ భాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 12, 13 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, హిదాయత్, షావలి, గౌస్ మున్నా, మౌస్, జిలానీ, సాదిక్, ఇర్ఫాన్, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, కొండారెడ్డి, మస్తానయ్య, గౌస్ మోదీన్, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.


బీడీ కాలనీలో ప్రచారం చేస్తున్న డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి

చెన్నూరులో..

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉన్నారని, మళ్లీ వైఎస్‌ఆర్‌సీపీకి ప్రజలు పట్టం కట్టాలని.. అప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం తరపున వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దత్త సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌లక్ష్మణ్ రెడ్డి, కమలాపురం నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డిలు కలిసి జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థులను కలిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. గురువారం ఎస్‌వీఐఎస్‌టీ కాలేజీ విద్యార్థులను, స్టాఫ్, లెక్చరర్లను కలసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించినట్లు ఆయన తెలిపారు.


విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు

ముగిసిన నామినేషన్ల ఘట్టం

కమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. చివరిరోజు గురువారం అత్యధికంగా 26 మంది నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థిగా పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి రెండో సెట్టు దాఖలు చేయగా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు నరేన్ రామాంజులరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు 26 మంది తమ నామినేషన్ పత్రాలను ఆర్ఓ గణేష్ కుమార్‌కు అందజేశారు. కాగా మొత్తం 35 మంది నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం స్క్రూటినీ ఉంది. అలాగే ఈ నెల 29 వరకు ఉపసంహరణకు గడువు ఉంది.


ఆర్ఓ గణేష్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి

కడప డీఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు

నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండటంతో ఆర్ఓ కార్యాలయం నుంచి 100 మీటర్ల వరకు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో కమలాపురం సీఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

కనుల పండువగా గ్రామోత్సవం

కడప కల్చరల్ : 'జై వీరబ్రహ్మ జై, గోవిందమాంబ జై, ఈశ్వరీ మాతా జై' అనే నామస్మరణ మార్మోగింది.'శరణమయ్యా.. బ్రహ్మయ్యా..' అని భక్తులు వేడుకున్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కడప నగరం బిల్టప్ సమీపంలోని గవర్నమెంటు హోమియోపతి కాలేజీ దగ్గర శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ రెండు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ప్రభాతసేవ, పారాయణం, విగ్రహాల హవనాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లెకు చెందిన శతాధిక ప్రతిష్ఠాచార్య గోవిందస్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. సాయంత్రం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్ధిమూర్తి, మహాగణపతి, ఆదిత్యాది నవగ్రహాల గ్రామోత్సవం ఉత్సాహ భరితంగా జరిగింది. స్థానికులు కాయకర్పూరం సమర్పించి, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శుక్రవారం విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం పూర్వపు మఠాధిపతి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ వెంకటాద్రిస్వామి, జగన్మాత శ్రీ ఈశ్వరీదేవిమఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి, రైల్వేకోడూరు మండలం వెంకటరెడ్డిపల్లె గ్రామానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ స్థాపకుడు శ్రీ శంకరానందగిరిస్వామి తదితరులు రానున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



రథంలో కొలువు దీరిన స్వామి, అమ్మవార్లు

అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు కృషి చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎన్నికల పరిశీలకులు శంకర్ విశ్వనాథన్ సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంతృప్తులను కూడా కలుపుకుని ముందుకు పోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ తులసిరెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి, పిట్ట రామిరెడ్డి, కంది వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటానమస్ గుర్తింపు లభించడం సంతోషం

కమలాపురం : కమలాపురంలోని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అటానమస్ గుర్తింపు లభించిందని ఆ కళాశాల చైర్మన్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఆ కళాశాలలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1992లో కమలాపురంలో కళాశాల స్థాపించామన్నారు. ఈ కళాశాలలో పేద, బీడి కార్మిక, వ్యవసాయ కూలీల పిల్లలు అనేక మంది విద్యనభ్యసించారన్నారు. అయితే వారికి ఉన్నత స్థాయి విద్య అందించాలన్న ఉద్దేశంతో 2017లో న్యాక్ గుర్తింపు కోసం ప్రయత్నం చేయగా మొదటి ఏడాదే బీప్లస్‌ప్లస్ గ్రేడ్ వచ్చిందన్నారు. అనంతరం ఏ గ్రేడ్ న్యాక్ గుర్తింపు లభించిందన్నారు. ప్రస్తుతం తమ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అటానమస్ గుర్తింపు లభించిందన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డా.పల్లాకృష్ణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల చైర్మన్ రాజగోపాల్ రెడ్డి

ఆర్థిక సహాయం

చెన్నూరు : మండలంలోని నజీర్‌బేగ్‌పల్లె గ్రామానికి చెందిన ముద్దల బాలమ్మ, జయరాముడు కుమారుని వివాహ కార్యానికి ఆర్థిక సహాయం అందజేయాలని గురువారం వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి దృష్టికి ఓబులంపల్లె వైఎస్‌ఆర్ సీపీ నాయకులు చల్ల వెంకటసుబ్బారెడ్డి తీసుకెళ్లారు. దీంతో గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాలమ్మ, జయ రాముడు కుటుంబానికి 5 వేల రూపాయలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవాణా బాడుగ పెంచాలని వినతి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : జిల్లా కేంద్రం నుంచి మండల ఎంఎల్ఎస్ పాయింట్లకు సివిల్ సప్లై బియ్యం రవాణా చేసే లారీ బాడుగలను పెంచాలని గురువారం స్థానిక సివిల్ సప్లై జిల్లా కార్యాలయంలో మేనేజర్ అర్జున్ రావుకు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, సివిల్ సప్లై లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు చంద్రారెడ్డి, వీరన్న, సర్దాం, ఖాజా, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.